కల్నల్ చంద్ర శేఖర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన వజ్రోత్సవ వేడుకల్లో జిల్లాకు చెందిన పారిశ్రామిక, సామాజిక, సాంస్కృతిక వంటి పలురంగాల్లో కృషి చేసిన లబ్ద ప్రతిష్ఠులైన ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా దేశ రక్షణలో సుమారు 38 ఏళ్ళు సేవలందించిన వజ్రపుకొత్తూరు మండలం బైపల్లి గ్రామానికి చెందిన కల్నల్ మద్దు చంద్ర శేఖర్‌కు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మత్స్యకార శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సమక్షంలో కల్నల్ చంద్ర శేఖర్‌కు సన్మానం చేశారు. కల్నల్ చంద్ర శేఖర్ సన్మానం పట్ల కవి, రచయిత,లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి, ఛత్తీస్ ఘడ్ తెలుగు మహా సంఘం సలహాదారుడు మొరిపల్లి బాబూరావు, ఉత్తరాంధ్ర ఉద్దానం సామాజిక సాంస్కృతిక సంస్థ అధ్య క్షుడు లండ రుద్రమూర్తి, సీనియర్ జర్నలిస్టు శివజ్యోతి, పొట్టి శివ కుమార్,బైపల్లి యువజన సేవా సంఘం భిలాయి సలహా దారుడు మొరిపల్లి ధర్మారావు, అధ్యక్షుడు పర్సుపల్లి వెంకట రావు, భిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షుడు బర్రి జోగారావు, భిలాయి మత్స్యకార సామాజిక సంస్థ ప్రధాన కార్య దర్శియెరుపల్లి భాస్కర్‌రావు అభినందనలు తెలిపారు.

మాజీ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - టెక్కలి: బీఎస్పీ పార్టీ నుండి టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన చింతాడ శ్రీను ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు వారి గృహంలో ఇరువురు మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రాంతీయ రాజకీయ పార్టీల పైన విశ్లేషణ, అదేవిధంగా జాతీయ పార్టీల పై ఉన్న ప్రాముఖ్యత గురించి మరియు స్థానికంగా ఉన్న ప్రజల ఆలోచన విధానాన్ని గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జన్నీ పరమేశ్వరరావు, బీజేపీ టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, నందిగాం మండల అధ్యక్షులు ఎదురి కామరాజు, బిజెపి నాయకులు పెద్ద లక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి అన్నేపు ఉమామహేశ్వరరావు, స్వచ్ఛ భారత్ మాజీ జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు ఉన్నారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర టెక్కలి: నిరుపేదలకు ఆకలి తీర్చేందుకు అభయం యువజన సేవాసంఘం వారు స్థాపించిన అభయం ఫుడ్ బ్యాంక్ మూడు వసంతాలు పూర్తి చేసుకొని నాలుగో వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా టెక్కలి, కోటబొమ్మాళి,నందిగాం మండలాల నుండి ఆసరలేని ఎనిమిది నిరుపేద కుటుంబాలకు శనివారం అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ పార్క్ వద్ద నెల రోజులకు సరిపడేలా 25 కేజీల రైస్ 20 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు అభయం యువ జన సేవా సంఘం అధ్యక్షులు లాడె కామేశ్వర రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో నిరుపేదలకు చేయూతనివ్వడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లాడె కామేశ్వర రావు, ఫౌండర్ మరియు సెక్రటరీ దేవాది శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ధర్మవరపు పూర్ణచారి, ట్రెజరర్ శ్రీనివాస్ బెహరా, సంఘ సభ్యులు యన్ సింహాచలం, అద్దాల వీరభద్రచారి,జ జగదీష్ పొరిడా, ఆట్ల నాగరాజు, మూగి దుర్గారావు, యు గోవింద రావు, యస్ మధన్ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం, శ్రీ జగన్నాథపురం పంచాయతీ కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న గ్రామీణా విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని పంచాయతీ సర్పంచ్ నూక శైలుజా సత్తిరాజు అన్నారు. శనివారం పాఠశాలకు అవసరమైన విద్యా వలంటీర్లను నియమించి, మరింత మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ, 40 వేల రూపాయలు చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. శ్రీ జగన్నాథపురం గ్రామమే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎంతో శ్రమ పడి ఇక్కడికి వస్తుంటారని, అందుకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని శైలజ సత్తిరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండ భాస్కరరావు, ఎంపీటీసీ సింగూర్ కళ్యాణి వాసు, ఉప సర్పంచ్ అన్నిపు భాస్కరరావు, పంచాయతీ పెద్దలు ఎండ నారాయణ, తిరలంగి చిన్నప్పుడు, గుంట సోమేశ్వరరావు, వెనకింటి సుజాత, విద్య కమిటీ చైర్మన్ సీతారత్నం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు. 40 వేల రూపాయలు పాఠశాలకు అందజేసిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభినందించారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా వారికి దేవుడు మరింత శక్తిని అందజేయాలని వారు కోరారు.

బిజెపిలోకి బోరుభద్ర ఎంపీటీసీ ప్రతినిధి చిన్నారావు

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం బోరుభద్ర ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, శనివారం బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎం మాధవన్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. విశాఖపట్నం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దాంతోపాటు మరి కొంతమంది వైయస్సార్ కార్య కర్తలు బిజెపిలో చేరారని ఆయన తెలిపారు.

నావికదళ ఉద్యోగంలో చేరిన మహిళకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ముత్యాల పేటకు చెందిన పొల్లాయి. మేఘన ఇటీవల భారత నావికాదళంలో ఉద్యోగంలో చేరి ఒరిస్సా రాష్ట్రం చిలక నావెల్‌బేస్‌లో ట్రైనింగ్ పూర్తి చేసి ట్రైనింగ్ పరీక్షలో 5వ ర్యాంకును సాధించి కేరళ రాష్ట్రంలో ఏవియేషన్ డిపార్ట్మెంటులో ఉద్యోగ బాధ్యలు స్వీకరించుటకు సిద్ధమవుతున్న మేఘన ట్రైనింగ్ పూర్తి చేసి వచ్చిన సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద ఆమె తల్లిదండ్రులు పొల్లాయి. హేమారావు, చామంతి, గ్రామస్తులు పులకల. శ్రీరాములు, పాతిన చంద్రశేఖర్, పాతిన వెంకట్రావు, సంగారు. లక్ష్మణరావు తదితరులు ఆమెకు పుష్పగుచ్ఛంతో అభినందించారు.

వంట కార్మికులకు గౌరవ వేతనం అమలు చేయాలి

ఏపి మిడ్ డే మీల్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మహాలక్ష్మి

విశాలాంధ్ర-నరసన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు, శానిటేషన్ కార్మికులకు గౌరవ వేతనం రూ.2వేలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, అల్లు మహాలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మిడ్ డే మీల్స్ కార్మికులు, శానిటేషన్ కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మహాలక్ష్మి మాట్లాడుతూ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతీ నెలా 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని అన్నారు. మెనూ ఛార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.30 ఇవ్వాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫ రా చేయాలని తెలిపారు. 10నెలలకు వేతనాలు చెల్లిస్తున్నారని, 12నెలలకు వేతనాలు చెల్లించాలని, ఐఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని, వంట చేసేటప్పుడు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబానికి 20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నెలకు ఒక రోజు శెలవు మంజూరు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంపుదల జరగాలని, రాజకీయ జోక్యం, అక్రమ తొలగింపులు లేకుండా చర్య లు తీసుకోవాలని అన్నారు. పథకాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు, కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలనే ఆలోచన మానుకో వాలని, కార్మికులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, మట్టి ఖర్చులు ఇవ్వాలని తమ డిమాండ్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, ఏ.రాధ, ఆర్.కాంతమ్మ, నాగమణి రత్నం, సూరమ్మ, విజయకుమారి, సరస్వతి, సుమలత, సంతోషికుమారి, జ్యోతి, నవీనా, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు, ఆర్.సురేష్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్టామి వేడుకలు

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలోని ప్రసిద్ధ కూర్మ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రద్ధా భక్తులతోశనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథులుగా హాజరై, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూర్మ గ్రామ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా 50 వేలు రూపాయలు విరాళంగా అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ "శ్రీకృష్ణ జన్మాష్టమి మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. కూర్మ గ్రామం ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం.ఇక్కడ జరిగే పండు గలు ప్రజలందరికీ ఐక్యత, సత్సంగం,ధర్మబద్ధత అనే విలువలను గుర్తు చేస్తాయి.గ్రామ అభివృద్ధి, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలుఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతించి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాలి మండలంలో.....

మండలంలో శనివారం కృష్ణా ష్టమి ఉత్సవాల సందర్భంగా, వాడవాడల కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మలగాం పంచాయతీ కారి పేట గ్రామంలో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయం వద్ద నిరంజన్ గిరి బాబా ఆధ్వర్యంలో, భగవద్గీత పారాయణం, హెూమం సత్సంగం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలు చేప ట్టారు. ఆలయం పీఠాధిపతి శ్రీమాన్ కొమర అప్పయ్య ఆధ్వర్యంలో, కొమర రాఘవ, కొమర నారా యణరావు, కొమర మురళి కార్యక్రమాన్ని జరిపించారు. మరువాడ పంచాయతీ చొక్కరువాని పేట గ్రా మంలో రాధా సత్యభామ సమేత శ్రీకృష్ణ మందిరంలో, పీఠాధిపతి చొక్కరి గణపతి రావు ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా పారా యణం, భజన కార్యక్రమాలు అన్న సమా రాధన కార్యక్రమాలు నిర్వహిం చారు. బోరుభద్ర పంచాయతీ గోదాలం గ్రామంలో ఉన్న కృష్ణ మం దిరం వద్ద పిలక ధనుంజయ మాస్టారు ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు, యువకులు కృష్ణాష్టమి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామి సత్సంగ కార్యక్ర మంలో పాల్గొని ప్రసంగించారు. హిందూ బంధువులందరూ ధర్మాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు అధ్యక్షులు సనపల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, భగవద్గీతలో భక్తులకు కావల సిన అన్ని రకాల బోధనలు, ధర్మాలు, మర్మా లు ఉన్నాయని తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువు రు భక్తులు, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కవిటిలో...

శ్రీకృష్ణాష్టమి వేడుకలను మండలంలో పలు గ్రామాలలో ఘ నంగా నిర్వహించారు. భారతీయ విజ్ఞాన కేంద్రంలో చిన్నారుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. అలాగే సాగరతీర గ్రామమైన ఇద్దివానిపాలెంలో శ్రీపాండురంగ స్వామి ఆలయంలో మహిళలు సామూహిక కుంకమర్చనలు, మధ్యాహ్నం అన్నసంతర్పన కార్యక్రమంతో పాటు సాయింత్రం శ్రీకృష్ణుడిని ఊయాలలో వేసి సంగీత భజన కార్యక్రమం నిర్వహించారు. కవిటిలోని ఛాయాదేవి హిందూధర్మిక సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులతో కృష్ణుడు, రాధా వేషాలు వేయించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. బోరివంక గ్రామంలోని యాదవ వీధిలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడంతోపాటు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని కల్పించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.

నందిగాంలో..

మండలంలోని పెద్దతామరాపల్లి, దేవుపురం, పోతులూరు, తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం వేడుకగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో గో పూజ, సత్సంగం కార్యక్రమం చేపట్టి పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోటబొమ్మాళిలో...

కోటబొమ్మాళి వంశధార విద్యాసంస్థల ప్రాంగణం శనివారం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. శ్రీకృష్ణ జ న్మాష్టమి సందర్భంగా నిర్వ హించిన వేడుకలు చిన్నా రుల ఆటపాటలతో, సాం స్కృతిక కార్యక్రమాలతో సందడి చేశాయి. ఈ వేడు కలకు సంస్థ వ్యవస్థావ కు లు చింతాడ అనురుద్రుడు ఆధ్వర్యం వహించారు. చి న్నారులు శ్రీకృష్ణ, గోపిక ల వేషధారణలో పాల్గొని అందరిని అలరించారు. వి ద్యార్థులు పాడిన కీర్తనలు, చేసిన నృత్యాలు చూసి తల్లిదం డ్రులు ఆనందపడ్డారు. ప్రత్యేకంగా "మట్కీ ఫోడ్" ఆట అందరినీ ఆకట్టు కుంది. ఈ సందర్భంగా విద్యా సంస్థల వ్యవస్థాపకులు అనురుద్రుడు మాట్లాడుతూ "మన సంస్కృతి, సంప్ర దా యా లను చిన్న వయసులోనే పిల్లలకు పరిచయం చేయాలన్నారు. ఇలాం టి ఉత్సవాలు వారిలో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా, మన సుకు ఆనందా న్నిస్తాయని ఆయన పేర్కొన్నారు. చిన్నారుల ఆటపాటలు, భజనలు, ఉట్టి కొట్టడాలతో వంశధార విద్యాసంస్థల ప్రాంగణం ఉత్సాహంగా భరితంగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఉత్తరాంధ్రలో యువత మరింత పటిష్టం కావాలి

మాజీ ఎమ్మెల్యే, అదీప్ రాజు

విశాలాంధ్ర-నరసన్నపేట: ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువత మరింత పటిష్టం కావాలని మాజీ ఎమ్మెల్యే, ఉత్తరాంధ్ర జోనల్ యువజన విభాగం వర్కింగ్ అధ్యక్షులు, అదీప్ రాజు అన్నారు. శనివారం ఆయన మబగాంలోని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య ఆప్యాయంగా పలకరించి, అదీప్ రాజును దుశ్శాలువతో సత్కరించారు. అలాగే కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవటంపై వైసిపి యువత గ్రామాల్లో ప్రచారం చేయాలని కోరుతూ, వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్‌కు శాలువతో సన్మానం చేసి, పుష్ప గుచ్ఛ మందించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యా క్షులు, మెంటాడ స్వరూప్, జిల్లా యూత్ అధ్యక్షులు, మార్పు పృథ్వీ, రాష్ట్ర యూత్ కార్యదర్శి, చింతు రాఘవ, ప్రతినిధులు, చక్రవర్తి, పాగోటి గోవిం దరావు, దండి జయప్రకాష్, చిన్ని జోగారావు, గుండ హరీష్, రెంటికోట త్రినాధరావు, బుద్దల రాజశేఖర్, తోట భార్గవ్, పొట్నూరు పృథ్వీ, పంచిరెడ్డి శివ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో...

పట్టణంలో మండలంలో శనివారం వివిధ ఆలయా ల్లో శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా ని ర్వహించారు. వైష్ణవా ల యాల్లో ప్రత్యేకంగా శ్రీ కృష్ణుని ప్రతిమలకు పూజ లు నిర్వహించి, ఊయల లో బాలక్రిష్ణునికి సేవలు చేసారు. స్థానిక శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ లక్ష్మినృసింహస్వామి పీఠం, డబ్బూరి వీధి మండపం, కాకతీయ యాదవ సంఘ భవనాల వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమిని భక్తి ప్రపత్తులతో నిర్వహించి వేద పారాయణలు చేసి, ప్రత్యేక నైవేధ్యాలను సమర్పించారు. రత్తకన్న వద్ద వారాహి పీఠంలో హిందూ ధార్మక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాలబ్ర హ్మానంద సరస్వతి ఆధ్వర్యంలో శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలను జరిపించారు. పలు ఆలయాలకు చిన్నారులు శ్రీ క్రిష్ణుని వేషధారణలతో వచ్చి అలరిం చారు. శ్రీ వైభవ వెంకటేశ్వ రాలయం, శ్రీ లక్ష్మినృసింహస్వామి పీఠం, డబ్బూరివీధి మండపాలవద్ద మహిళలు, భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

బ్యూటీపార్లర్ నిర్వహణలో ఉచిత శిక్షణ 22 నుంచి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల, ఎచ్చెర్ల మండల కాంప్లెక్స్ రోడ్లోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో మహిళలకు బ్యూటీ పార్లర్ నిర్వహణలో ఈ నెల 22వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ ఎన్. రాంజీ తెలిపారు. 35 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో మహిళలకు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. 19-45 ఏళ్ల లోపు గల ఉమ్మడి జిల్లాకు చెందిన మహిళలు ఈ కోర్సులో చేరొచ్చన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 7993340407. 95534 10809కు సంప్రదించాలన్నారు.

ప్రిన్సిపాల్ వ్యవహారం మహిళ లోకానికి సిగ్గు చేటూ

- రాజకీయ ఉచ్చులో పడి ఎమ్మెల్యే పైనే ఆరోపణాలు
- మా ఎమ్మెల్యే సంస్కారవంతుడు
- తెలుగు మహిళా ప్రతినిధులు
- మా బిడ్డే కదా అని ఆలోచిస్తున్నాం
- దళిత సంఘాల ప్రతినిధులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పొందూరు కెజిబివీలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న ఆర్ సౌమ్య ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసత్య ఆరోపణలు చేసి మహిళా లోకం సిగ్గు పడేలా ప్రకటనలు చేయడం సరికాదని తెలుగు మహిళా ప్రతినిధులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీతా సాగర్, పిఏసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, వార్డు ఇంచార్జ్ ఎన్ని శ్రీదేవి లు అన్నారు. ఎమ్మెల్యే పై నిరాధర ఆరోపణలు చేస్తున్న ఉద్యోగిని వ్యాఖ్యలను ఖండించారు. శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆమె నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తు సహచర ఉద్యోగులను కించపరిచడమే ఆమె నైజమని ఆగ్రహించారు. మా ఎమ్మెల్యే సంస్కారవంతుడని మహిళల పట్ల ఆప్యాయత అనురాగాలు వ్యక్తం చేస్తారే కానీ అనుచిత వ్యాఖ్యలు చేయరని స్పష్టం చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి నే చిత్రహింసలకు గురిచేసి సంసార జీవితం నాశనం చేసుకున్న సైకో అని విమర్శించారు. మా ఎమ్మెల్యే రవికుమార్ విద్య వ్యాప్తికి నిరంతరం శ్రమించే శ్రామికుడని అటువంటి ఉన్నతమైన వ్యక్తిపై అసత్య ఆరోపణలు తగదు అన్నారు. మహిళలు పట్ల ఎమ్మెల్యే కు ఎంతో చిత్తశుద్ధి ఉందని అందుకని అ పార్టీలో మహిళలే అధిక సంఖ్యలో పనిచేస్తున్నారని వారు గుర్తుచేశారు. అవినీతి ఆరోపణలలో చిక్కుకొని అవి బయట పడడంతో ఆధారాలు లేని ఆరోపణలు ఎమ్మెల్యే పై చేస్తున్నా రని విమర్శించారు.బదిలి జరిగిన నేపథ్యంలో అనారోగ్య కారణాలు అంటూ సెలవు పెట్టిన ప్రిన్సిపాల్ ప్రతిపక్ష నాయకులు తో కలిసి ఎమ్మెల్యే పై బహిరంగ ఆరోపణలు ఎలా చేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ ఇచ్చిన స్క్రిప్టులు చదవటం అంతేకాకుండా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ దిగజారుడు తనంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి నిరాధర ఆరోపణలు మానుకోకపోతే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుతో పాటు జిల్లా ఎస్పీ మహిళలం దరు కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

మా బిడ్డే కథ అని ఆలోచిస్తున్నాం... దళిత ప్రతినిధులు

మా బిడ్డే కథ అని ఆలోచన చేస్తే దళిత జాతి తలవంచుకునేలా ఆర్ సౌమ్య వ్యవహరించటం తగదని, ఎమ్మెల్యే ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేయటం సమంజసం కాదని దళిత సంఘ ప్రతినిధులు ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యులు తోట రాములు మండిపడ్డారు. అవినీతి బహిర్గతం కావడంతో ఇష్ట రాజ్యాంగా వ్యవహరించి రాజకీయ ఉచ్చులో పడి విమర్శలు చేయడం తగదన్నారు. ఉద్యోగం చేసుకొనే నీ కెందుకమ్మ రాజకీయాలు అని హితవు పలికారు. ప్రతిపక్ష నాయకులతో మమేకం మై రాజకీయ ఉచ్చులో చేరాలనుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేయలని స్పష్టం చేశారు. దళితుల పట్ల ముఖ్యంగా మహిళలు పట్ల గౌరవంగా వ్యవహరించే వ్యక్తి రవికుమార్ అని అన్నారు. ప్రతివక్షలతో చేతులు కలిపి అన్ని స్థాయిలలో పిర్యాదు చేశావుకదా పరిష్కరం వచ్చే వరకు ఆగలేవా అంటూ నిలదీశారు. పాఠశాలలో జరిగే తప్పులను ప్రశ్నించే హక్కు ఎమ్మెల్యే కు ఉందని దానిని చిన్న తనంగా బావిస్తే ఉద్యోగం వదిలి రాజకీ యాల్లో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గౌరీ, గుడ్ల రాజ్యలక్ష్మి, పొన్నాడ అప్పలసూరి, అప్పన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతులు కుటుంబాలను పరామర్శించిన టెక్కలి నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ తిలక్

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం ఉమిలాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి దుక్క అప్పారావు ఇటీవల మృతిచెందగా, ఆ కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ శనివారం పరామర్శించారు. లక్కీవలస పంచాయితీ సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి మాతృమూర్తి అంకమ్మ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాలి మండలం మాజీ పీఏసీఎస్ చైర్మన్, ఉమలాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కిల్లి జగన్నాయకులు (గోవిందరావు), ఎంపీపీ ప్రతినిధి మేరుగ అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు

కిడ్నీ వ్యాధిగ్రస్తుల మృత్యుఘోష రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా..?

విశాలాంధ్ర-పలాస: ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల మృత్యుఘోష రాష్ట్ర ప్రభుత్వం నాకు పట్టదా..? ఇదేనా పాలకులు చేసిన అభివృద్ధి అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు. కార్యదర్శి వర్గ సభ్యులు కోనారి మోహన్ రావు లు ప్రశ్నించారు. ఉద్దానం కిడ్నీ వ్యాధులకు కారణాలు పరిశీలించడానికి అంతర్జాతీయ నిపుణులతో కూడిన బృందాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న 40 డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్దానంలో కిడ్నీ వ్యాధులతో ప్రజలు చనిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం జీవో నెంబర్ 102 ద్వారా పలాసలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మరియు రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. కిడ్నీ ఆసుపత్రిలో 60 డాక్టర్ పోస్టులకు గాను 40 డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీని వలన కిడ్నీ వ్యాధిగ్రస్తులకి వైద్యం అందక మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 108 ద్వారా ఉచితంగా డయాలసిస్ కేంద్రానికి తీసుకువచ్చే వారిని ఇప్పుడు ఆ సౌకర్యాన్ని ప్రభుత్వం ఎత్తి వేయడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు .ఉన్నవి తీసివేయడమేనా పాలకులు చేస్తున్న అభివృద్ధి అని వారు ప్రశ్నించారు. నెఫ్రో ప్లస్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న డయాలసిస్ కేంద్రం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నెఫ్రాలజీ డాక్టర్ లేక సరిపడే బెడ్స్ లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పౌర విమానాయా శాఖ మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడుకు ఇది పట్టదా అని వారు ప్రశ్నించారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని ఎందుకు పరిశోధన కార్యక్రమాలు చెయ్యడం లేదని వారు కేంద్రమంత్రిని ప్రశ్నించారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు గతంలో ఉన్న సౌకర్యాలు ఎత్తేయడంతో డయాలసిస్ కు వచ్చేవారు 1600 రూపాయలు కిట్లు కొనుక్కొని వచ్చి డయాలసిస్ చేసుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దానం గ్రామాలకు సుజలదార శుద్ధ జలాల నీరు పైపు లైన్ ద్వారా ఇప్పటికీ అనేక గ్రామాలకు అందకపోవడం తో మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంచినీరు అందించలేని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తామని ప్రగల్బాలు పలుకుతుందని విమర్శించారు. పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని, తగినంత మంది సిబ్బందిని, నెఫ్రాలజిస్ట్ లను శాశ్వత ప్రాతిపదిక పైన నియమించాలని ,అన్ని స్పెషలిస్ట్ సేవలు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేసారు. డయాలసిస్ రోగులకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, పెన్షన్స్ అందరికీ ఇవ్వాలని, దయాలసిస్‌కు వచ్చిన పేషెంట్ తో పాటు సహాయకులు కూడా భోజన సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే కిడ్నీ వ్యాధికి సంబంధించి గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ,అక్కుపల్లి తో సహా అన్ని పిహెచ్‌సిలలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంగారు.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

ఉద్దానం వాటర్ ప్రాజెక్టు ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-పలాస: ఉద్దానం వాటర్ ప్రాజెక్టులో గత 27 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో కొంతమందిని తొలగించడం పట్ల శనివారం కాశీబుగ్గ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు ముందస్తు ఏ విధమైన సమాచారం ఇవ్వకుండా 132 మంది సిబ్బంది లో 105 మందిని నిర్దాక్షిణ్యంగా మెగా కంపెనీ ఇంచార్జ్ విధుల నుండి తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంకు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ, రైతు సంఘ నాయకులు గోరకల బాలకృష్ణ, రామకృష్ణ, జగన్ తదితరులు సంఘీ భావం తెలుపుతూ ప్రసంగించారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో దివంగత నేత ఎర్రంనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తమకు విధులలోకి తీసుకున్నారని అదే తెలుగుదేశం ప్రభుత్వంలో ఉద్యో గులను అన్యాయంగా తొలగించడం పట్ల ఆందోళన వారు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ డబ్ల్యూఎస్ రూరల్ డ్రింకింగ్ వాటర్ సప్లై కాంట్రాక్టర్స్ వర్కర్స్ యూనియన్ నేతలు కే నీలాచలం, కే రాజశేఖర్, బి జోగారావు, ఎం వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర ు టెక్కలి: అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు పేర్కొన్నారు. మండలంలోని మేజర్ పంచాయితీ మందా పొలం కాలనీ వద్ద సుమారు 2కోట్ల నిధులతో పాత జాతీయ రహదారి డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలలో రహదారులు, డ్రైనేజీలు కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజల సమస్యలను అభివృద్ధిని గాలికి వదిలేసి బటన్ నొక్కే పథకాలు తప్ప ప్రజల గురించి వైసిపి ప్రభుత్వం ఏనాడు ఆలోచించలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోల్ల లవకుమార్, కోళ్ల కామేష్,దల్లి ప్రసాద్ రెడ్డి,ప్రఫుల్ల పరిడ, జీరు వెంకటరెడ్డి,కోరాడ రాంప్రసాద్,పట్ట మోహన్, కొనారి శంకర్, అప్పారావు, మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై ర్యాలీని విజయవంతం చేయండి

నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్.

విశాలాంధ్ర , టెక్కలి: రైతులకు ఎరువులు సాగునీరు అందజేయాలని కోరుతూ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9:00 గంటలకు జరుగుతున్న ర్యాలీని విజయవంతం చేయాలని తిలక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రైతు ర్యాలీ అంబేద్కర్ కూడలి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించి అనంతరం రైతులు పడుతున్న సమస్యలపై ఆర్డీవోకి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈర్యాలీలో నియోజకవర్గంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యు లు, రాష్ట్ర జిల్లా వైసీపీ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ ప్రశంసా పత్రం నా బాధ్యతను పెంచింది

ఆసుపత్రి సూపర్డెంట్ గణేష్.

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాకు ఇచ్చిన ఈ ప్రశంస పత్రం నాలో మరింత బాధ్యతను పెంచిందని స్థానిక సామాజిక ముప్పై పడకల ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ పొన్నాడ గణేష్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే కోపం మరి సామాజిక ఆసుపత్రి ఎంతగానో అభివృద్ధి పథంలో నడుస్తుందని, అయినప్పటికీ వైద్య సేవలోనూ, ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడపడంలో గాని మరింత మెరుగైన సేవలు అందించవలసిన అవసరం ఉందన్నారు. తనకు ప్రశంస పత్రం అందజేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కకర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని ఉమ్ము చేయనని వారి ఆదేశానుసారం ఆస్పత్రిని మరింత ప్రకటి పదవులు నడిపిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతను గుర్తు ఎరిగేందుకే ఇటువంటి ప్రశంస పత్రాలు ఇస్తారని, దాన్ని మనం సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హాస్పటల్లో సిబ్బంది కూడా మరింత సిద్ధ శుద్ధితో పనిచేయవలసిన అవసరం ఉందని, అందుకు ఒక ప్రణాళిక బద్ధంగా అందరిని నడిపిస్తానని ఆయన తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరం ఉండాలి : సీఐ చింతాడ ప్రసాద్

విశాలాంధ్ర-హిరమండలం: యువతీ యువ కులారా మత్తు పదార్థాలు కు దూరం గా ఉండాలని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం హిర మండలం పంచాయతీ యువకుల తో ఏబీ రహదారి గుండా ఎస్సై ఎం డి యాసిన్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గంజాయి నిషేధంపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ యువత మత్తు నిచ్చే పదార్థాలకు దూరంగా ఉండాలని పాన్ పరాగ్, ఖైని, గుట్కా, గంజాయి తదితరమత్తు పదార్థాలు కు దూరంగా ఉండి భవిష్యత్తు ను బంగారు భవిష్యత్తు గా తీర్చి దిద్దు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పోతు రాజు శ్రీధర్, వి సాయి, పోతు రాజు బాలకృష్ణ తదితరయువ కులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం

సర్దార్ గౌతు లచ్చన్న పోరాటాలు భావితరాలకు తెలియాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: : సర్దార్ గౌతు లచ్చన్న పోరాటాలు భావితరాలకు తెలియాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం డే అండ్ నైట్ కూడలి వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీలతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ వేడుకలుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యోద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎలా చేశారో శ్రీకాకుళం జిల్లాలోనూ అదే ఉద్యమం సాగించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బీసీ వర్గం కోసం మన పార్లమెంట్, అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్ళిందన్నారు. అప్పటి నుంచి బీసీ వర్గానికి రిజర్వేషన్ రావడంలో సర్దార్ గౌతు లచ్చన్న కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. ఇచ్ఛాపురం నుండి చెన్నై వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న యువతకు, భావితరాలకు సర్దార్ గౌతు లచ్చన్న చేసిన త్యాగాలు గూర్చి తెలియజేయాలన్నారు. ఇలాంటి గొప్ప నాయకులు జిల్లాలో పట్టడం జిల్లాకే గర్వకారణమన్నారు. మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా ముఖ్య మంత్రి, మంత్రివర్గ సభ్యులు మంత్రివర్గంలోని చర్చించి ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని జరగాలని, ప్రతి సంవత్సరం జరగాలనే ఉద్దేశం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ కి దానిని గురించి కృషి చేసినటువంటి మంత్రివర్గ సభ్యులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న ఎన్నో పోరాటాలు చేశారన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గొండు శంకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన టువంటి పోరాట యోధుడన్నారు. అన్ని విషయాల్లో కూడా సాక్షాత్తు ఒక స్నేహితుని ఇక్కడికి తీసుకొచ్చి ఎన్జీ రంగా ఎంపీగా కూడా గెలిపించినటువంటి ఉన్నతమైనటువంటి మనసున్న మహోన్నతమైన వ్యక్తి ఈ రోజు శ్రీకాకుళానికి దేశవ్యాప్తంగా పేరుంది అంటే అది సర్దార్ గౌతు లచ్చున్న పేరు చెప్పక తప్పద న్నారు. సర్దార్ అనే బిరు దు దేశంలో ఇద్దరికే వచ్చిందని అందులో సర్దార్ వల్లభాయ్ పటేల్, రెండవది సర్దార్ గౌతు లచ్చన్నకు మాత్రమే ఆ బిరుదు దక్కిందంటే అది ఆయన యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఆయన ఆశయా లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాలు, నేటి తరం ఆయనను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. చౌదరి బాబ్జీ, రమణమాదిగ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, అభిమానులు, పాల్గొన్నారు.

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేయాలి

ఈ నెల 25 మహా ధర్నాకు తరలిరండి
మెమో 57 అమలుకై పోరాటానికి సిద్ధం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను అనుసరిస్తూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేయాలనీ డిఎస్సీ 2003 ఫోరం జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో కొత్తకోట శ్రీహరి అధ్యక్షత న మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మరియు 1 .9 .2004 కు ముందే నియామక ప్రక్రియ పూర్తయి పోస్టింగులు మాత్రం ప్రభుత్వ విధానాల వల్ల ఆలస్యమైనా మరికొందరి ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపు చేయమని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా నాన్చుడి ధోరణి ప్రదర్శించడం వలన తప్పని పరిస్థితులలో ఆగస్టు 25 విజయవాడ ధర్నా చౌక్ కేంద్రంగా మహాధర్నాను నిర్వహించి తలపె ట్టామన్నారు. ఈ ధర్నాకు బాధిత డిఎస్సీ 2003 ఉపాధ్యాయు లు,బాధిత ఉద్యోగులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు 16 రాష్ట్రాలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మేమోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో అర్థం కావడం లేదని , అనేక వినతులు విజ్ఞప్తులు ద్వారా ప్రభుత్వ పెద్దలకు నివేదించిన తర్వాత ... ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్రస్థాయి మహాధర్నాను ఈనెల 25వ తేదీ సోమవారం నాడు విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్నామని, ఈ మహా ధర్నా లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పల శివరాం ప్రసాద్, ఎస్వీ రమణ, దానేటి. కేశవరావు ,కూన రంగనాయకులు ,పూజారి హరి ప్రసన్న, సూర. పాపారావు, కరిమిరాజేశ్వరరావు, గురుగుబెల్లి భాస్కరరావు ఫోరం కన్వీనర్లు ఏ తిరుమల , ఏ లక్ష్మణ్ జి.గోవిందరావు, నారాయ ణ రావు,పాల్గుణ రావు లతోపాటు వివిధ మండలాల డీఎస్సీ 2003 కన్వీనర్లు,వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

పేదల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు గౌతు లచ్చన్న

విశాలాంధ్ర-నరసన్నపేట: స్వాతంత్ర్య పోరా టంలో పాల్గొని, రాష్ట్రంలోని పేదల అభ్యు న్నతికి ఎనలేని కృషి చేసిన నాయకుడు, సర్దార్ గౌతు లచ్చన్న అని నియోజకవర్గ శ్రీ శయన సంఘం ప్రతినిధి, టి.వి.చంద్ర మోహన్ దేవ్ అన్నారు. శనివారం సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సంధర్భం గా స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీ పంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా లచ్చన చిత్రపటానికి ఆయన పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం చంద్ర మోహన్ దేవ్ మాట్లాడుతూ స్వాతం త్ర్య సమర యోధుడుగా, రాష్ట్ర మంత్రిగా, ప్రతిపక్ష నాయకుడుగా పలు పదవులు చేపట్టిన గౌతు లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశయ న సంఘం ప్రతినిధులు, దంత శ్రీనివాస రావు, బొంతల సింహాచలం, వంకతాటీ దా లి రాజు, దండుపాటి రాధాకృష్ణ, డొంకాన మణికంఠ, కోల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో....

సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతి వేడుకలను శనివారం మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నెల వంక, రాజపురం,మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయన విగ్రహాలకు,

చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో ధనుంజయ మజ్జిలు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు శ్రీధర్, సల్ల జీవన్, బి హేమచలం ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న ఆశయాల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలి

విశాలాంధ్ర-పలాస :సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. సర్దార్ జయంతి వేడుకలను రాష్ట్ర ఉత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో శనివారం పలాసలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను నెహ్రూ పార్క్ వద్ద మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని, స్వాతంత్ర్య సమరయోధుడిగా, జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమాలు నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూరెల రాజు, వద్ది యాదగిరి, గౌతు అభిమానులు పాల్గొన్నారు. పలాస ఎంపిడిఓ కార్యాలయంలో ఎపిడిఓ కె.వసంత కుమార్ అధ్వర్యంలో లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. అదే విదంగా వివిధ కార్యాలయాలలో లచ్చన్న వేడుకలు ఘనంగా

నిర్వహించారు.

మందసలో.....

సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య భూమిక వహించారని, ఆయన ఉద్యమాలు చేసి స్వాతంత్ర పోరాటంలో ముందుండి లక్షలాది మందికి స్ఫూర్తిదాతగా నిలిచారని మందస టీడీ నాయకులు అన్నారు. శనివారం గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా మండలంలో బాలిగాం, వారివురం జంక్షన్లో లచ్చను విగ్రహానికి ఎన్డీఎ కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.మండల ప్రజా పరిషత్ మందస కార్యాలయం లో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది , ఈ వేడుకలో డివిజినల్ పంచాయతి అధికారి,టెక్కలి ఇప్పిలి వెం కట రమణ , మండల పరిషత్ ఆభివృద్ధి అధికారి అల్లువాడ తిరుమల కుమార్ , పరిపాలనాధికారి బూరగాన ఋషేశ్వరరావు గారు మరియు మండల పరిషత్ సిబ్బంది అలాగే వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషం

విశాలాంధ్ర-నందిగాం: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు, ట్రాన్స్‌జెం డర్స్ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన సందర్భంగా నందిగాం మండలంకాపు తెంబూరు గ్రామంలో స్త్రీ శక్తి టికెట్స్ స్థానిక నాయకులు కొల్లి హరిబాబు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ముందు చూపు మహిళ లు, యు వత, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమృద్ధిగా కలు గుతుంద న్నా రు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకదాని తరువాత ఒకటి నెర వేర్చుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర ఐటీ శాఆఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుదులకు కృతజ్ఞతలు తెలిపారు. స్త్రీశక్తి పథకం టిక్కెట్లు తన చేతుల తో మహిళలకు అందజేసినందుకు చాలా ఆనందంగా ఉం దని ఆయన తెలియజేశారు.

లయన్ తెప్పలకు బాల సాహిత్య పురస్కారం

విశాలాంధ్ర-పలాస: విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి మరియు ఉభయ తెలుగు రాష్ట్రాల మాస పత్రిక బాల బాట 18వ వార్షికోత్సవంపురస్కరించుకుని సంపాదకు రాలు కొల్లూరు స్వరాజ్య వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లి దండ్రుల జ్ఞాపకార్థం పలాసకు చెందిన సీని యర్ రచయిత ,జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తిని దుశ్శాలువ్వ,జ్ఞాపిక ,రెండున్నర వేల రూపాయల నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ,ఆంధ్ర ప్రదేశ్ సారస్వత పరిషత్ అధ్యక్షులు డా .గజల్ శ్రీనివాస్ , అనిల్ కుమార్ రచయిత కొలచిన రా మ జగన్నాథ్‌లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా తెప్పలను పలు సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు .

ఉపాధి పనులు లేవు.. వేతనాలు రావు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వా రా కేంద్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 100 రోజు లు పని కల్పన చేస్తుండగా ప్రస్తుతం జూన్ మాసం ఆఖరి వారం నుండి పని నిలుపుదల చేశారు. పక్షం రోజుల పాటు వ్యవసాయ పనులులో నిమగ్నమాయ్యమని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నామని చిన్నకాగితపెల్లి పంచియాతికి చెందిన రైతు కులీలా సంఘము నాయకులు మునకాల గోవిందరావు తెలిపారు. చివర మూడు వారాల వేతనం కూడా రాలేదని, ఈ సమయంలో ఎరువులు, పురుగులమందులు ఖర్చులు ఉండటం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఋతు సంబంధిత నిరుద్యోగం వలన వ్యవసాయ కూలీలు కాలిగా ఉన్నారని, ఈ సమ యం లో పని కల్ప న, పాత బకాయలు చెల్లించినట్లాయితే రైతులకు, రైతు కూలీలకు ప్రభుత్వం ప్రోత్సాహకత కల్పించినట్లు ఉంటుందని అన్నారు.

ఉత్తమ ఎస్ఓగా లక్ష్మీదేవి

విశాలాంధ్ర-కవిటి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏడాది ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రభుత్వం ప్రశంసా పత్రాలు అందజేస్తుంది. ఈ ఏడాది కవిటి మండలం కొత్త పాలెం కేజీబీవీ ఎస్ఓ పి. లక్ష్మీదేవి ఎంపిక కావడంతో జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యా లయం వద్ద జిల్లా మంత్రి కింజారపు అచ్చం నాయుడు చేతుల మీ దుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ సి బ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-నందిగాం: విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపుని స్తాయని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు అన్నారు. మండలం కర్లపూడి పంచాయతీ పోతులూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రాజు అదే మండలం మొంద్రాయివలస పంచాయతీ సుబ్బమ్మపేట ప్రాథమిక పాఠశాలకి బదిలీ కావడంతో గ్రామస్థులు పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు సర్పంచి తమిరె రాజు, మాజీ సర్పంచి నరసిం హులు, ఉపాధ్యాయుడిని దుశ్శాలువతో సన్మా నించి సత్కరించారు. ప్రధానో పాధ్యాయుడు రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు వురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత ఉపాధి శిక్షణ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్ సెంటర్లో ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రిషియ సన్, అసిస్టెంట్ మాన్యువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. కనీసం పదో తరగతి విద్యార్హత కలిగి 18-30 ఏళ్ల లోపు యువకులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికేట్తో పాటు ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోగా తమ సర్టిఫికేట్లు, ఆధార్, పాస్పోర్ట్ సైజు ఫోటోతో ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలోని స్కిల్ హబ్సెంటర్‌కు హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 7989177887కు సంప్రదించాలన్నారు.

Change of Name

I gedela Nirmala w/o gedela yogesh previ-ously called dugana Nirmala resident of so mpeta srikakulam di strict now changed my name from duga na nirmala to gedela Nirmala for all the purpose.